RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

7382966665

7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 176 ఆదివారం, ఏప్రిల్ 27 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH



### రెస్క్యూ ఆపరేషన్ కు తాత్కాలిక బ్రేక్

**అమ్రాబాద్ :** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో రెస్క్యూ ఆపరేషన్‌ను శనివారం నిలిపి వేశారు. ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఫిబ్రవరి 22న ప్రమాదం జరిగి ఎనిమిది మంది గల్లంత య్యారు. ప్రమాదం జరిగిన నాటి రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. ఇప్పటి వరకు 63 రోజులుగా అవిశ్రాంతంగా కొనసాగిన రెస్క్యూ ఆపరేషన్‌కు శనివారం నుంచి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇద్దరి మృతదేహాలను వెలికితీసిన రెస్క్యూ సిబ్బంది, మిగిలిన ఆరుగురి ఆచూకీ కోసం ఆపరేషన్ కొనసాగించారు. అయితే ఇంత వరకు ఆరుగురి ఆచూకీ లభ్యం కాలేదు.

# తెలంగాణ రైజింగ్

# బ్రాండ్ అంబాసిడర్లు మీరే

**హైదరాబాద్:**""గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో భాగంగా ఉన్న తెలంగాణ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో దశాబ్దాలపాటు పోరాడి ంది. విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు ఉద్యమానికి నాయకత్వం వహించ ారు. వారి పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా గత పదేళ్లు గా ప్రజల ఆకాంక్షలు నెరవే రలేదు. తమ ఆకాంక్షల సాధన కోసం ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యంగా




విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు, అణగారిన కులాల ఆకాంక్షలు నెరవేర్చడం మా కర్తవ్యం" అని సీఎం రేవంత్ అన్నారు."భారతదేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను మేం ప్రారంభించాం. 15 ఆగస్టు 2024 న రూ. 20,617 కోట్లు చెల్లించి 25లక్షల 50 వేల మంది రైతులను పూర్తిగా రుణ విముక్తులను చేశాం. స్వాతంత్ర్య దినోత్సవం రోజున తెలంగాణ రైతాంగానికి అప్పుల నుంచి విముక్తి లభించింది. భారతదేశంలోనే ఇది అతిపెద్ద రుణ మాఫీ. తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పేరుతో ఎకరాకు ఏడాదికి రూ. 12 వేల చొప్పున ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. భూమి లేని రైతు కూలీలకు ఒక్కో కుటుంబానికి ఏడాదికి రూ. 12,000 సాయం అందిస్తున్నాం.

## ఏపీ సర్కార్ కు కేంద్రం గుడ్ న్యూస్..

## భారీగా నిధుల విడుదల



**అమరావతి :**ఏపీలో కూటమి ప్రభుత్వానికి కేంద్రం ఇవాళ శుభవార్త చెప్పింది. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధుల్ని ఇవాళ విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ నిధుల బకాయిల్ని కేంద్రం ఆంధ్రప్రదేశ్ ఖజానాకు జమచేసింది. దీంతో అమరావతి రాజధాని పనుల తిరిగి ప్రారంభానికి ప్రధాని మోడీ రాక వేళ కేంద్రం నుంచి అందిన సాయం చర్చనీయాంశమవుతోంది. 15వ ఆర్థిక సంఘం ఆంధ్రప్రదేశ్ కు 2024-25 సంవత్సరానికి సంబంధించి ఇవ్వాల్సిన రూ. 1121.20 కోట్ల నిధుల్ని ఇవాళ కేంద్రం విడుదల చేసింది. రాష్ట్రంలోని జిల్లా, మండల పరిషత్తులకు, పంచాయతీలకు ఈ నిధులు కేటాయించారు. 2024-25 సంవత్సరానికి రెండో విడతగా కేంద్రం నుంచి ఈ నిధులు విడుదల చేశారు. ఈ నెలలో రాష్ట్రంలో 16వ ఆర్థిక సంఘం పర్యటించి వెళ్లింది. రాష్ట్రం నుంచి తీసుకున్న ప్రతిపాదనల ప్రకారం కేంద్రానికి సిఫార్సులు చేస్తోంది. 15వ ఆర్థిక సంఘం ప్రణాళిక ప్రకారం ఈ నిధులలో 70 శాతం గ్రామ పంచాయతీలకు, 20 శాతం మండల పరిషత్‌లకు, మిగిలిన 10 శాతం జిల్లా పరిషత్‌లకు కేటాయించబడతాయి.

## పోప్ ఫ్రాన్సిస్‌కు ఘన నివాళి..

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రపంచ నాయకుల హాజరు



క్రైస్తవ మత గురువు పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలలో పాల్గొనేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వాటికన్ సిటీకి చేరుకు న్నారు. అక్కడ ఆమె సెయింట్ పీటర్స్ బాసి లికాలో పోప్‌కు నివాళులర్పించారు. రాష్ట్రపతి వెంట మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు, సహాయ మంత్రి జార్జ్ కురియన్, గోవా అసెంబ్లీ ఉపాధ్యక్షుడు జోషువా డి'సౌజా కూడా ఉన్నారు. రాష్ట్రపతి పర్యటన గురించి వివరిస్తూ.. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఎక్స్ (ట్విట్టర్)లో ఫోటోలను పంచుకుంటూ, "రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ బాసిలికాలో పోప్ ఫ్రాన్సిస్‌కు నివాళులర్పించారు" అని రాశారు. రాష్ట్రపతి ముర్ముతో పాటు మంత్రి కిరెన్ రిజిజు, సహాయ మంత్రి జార్జ్ కురియన్ కూడా నివాళులర్పించడానికి చేరుకున్నారు. రాష్ట్రపతి ముర్ము శు క్రవారం రోమ్‌కు చేరుకున్నారు. శనివారం జరిగిన పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలలో పాల్గొన్నారు. నివాళులర్పించిన తర్వాత, కార్డినల్ కెవిన్ ఫారెల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పోప్ ఫ్రాన్సిస్ పార్థివ దేహాన్ని ఉంచిన శవపేటికను మూసివేశారు. ఆయన ముఖాన్ని ఆయన దీర్ఘకాలపు వేడుకల నిర్వాహకుడు ఆర్చ్ బిషప్ డియెగో రావెల్లి కప్పారు.

## కశ్మీర్ ఒక ఆరనిమంట రగిలించింది అమెరికానే..

# ట్రంప్ మినహాయింపు అంతే

**అమెరికా:**కశ్మీర్ దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్య. ఈ వివాదం ఎందరో ప్రాణాలను బలిగొంది, దక్షిణాసియాలో అస్థిర తకు కారణమైంది. కశ్మీర్ సమస్య తీవ్రతరం కావడానికి, ప్రాంతంలో ఉగ్రవాదం పెరగడానికి అమెరికానే ప్రధాన కారణమని, అమెరికా అధ్యక్షుల సహకారంతోనే పాకిస్తాన్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చిందని తాజాగా పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యానించడం ఈ వాదనకు బలం చేకూరుస్తోంది.. ఈ ఆరోపణల వెనుక చారిత్రక నేపథ్యం, వివిధ దృక్కోణాలను విశ్లేషించాల్సిన అవసరం ఉంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. భారత్, పాక్‌లు రెండూ తనకు స్నేహితులే అని పేర్కొన్నారు. కశ్మీర్ అంశం గురించి ప్రస్తావిస్తూ.. "కశ్మీర్ సమస్య వెయ్యేళ్లుగా అలాగే ఉంది. ఆ రెండు దేశాలే దాన్ని ఎలాగోలా పరిష్కరించుకుంటాయి" అని అభిప్రాయపడ్డారు. భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న మాట నిజమేనని, అయితే అవి ఎప్పుడూ ఉన్నవేనని



వ్యాఖ్యానించారు. అయితే, పాకిస్తాన్ 1947లో ఏర్పడిందన్న కనీస జ్ఞానం కూడా ట్రంప్‌కు లేదా అని నెటిజన్లు విమర్శించారు. ట్రంప్ కొంత భారత్ పట్ల అనుకూలంగా ఉన్నా.. మిగతా అధ్యక్షులందరూ పాకిస్తాన్ పాటే పాడేవారు. నాడు సోవియట్ నాశనానికి తర్వాత అఫ్ఘనిస్తాన్ సహా మధ్యప్రాచ్యంలో ఆధిపత్యానికి అమెరికా ప్రతీసారి పాకిస్తాన్ ను పావుగా వాడుకుందన్నది వాస్తవం. ప్రచ్ఛన్న యుద్ధం సమయంలో సోవియట్ యూనియన్‌ను ఎదుర్కో వడానికి అమెరికా పాకిస్తాన్‌తో వ్యూహాత్మక మైత్రిని ఏర్పరచ ుకుంది. ఈ క్రమంలో పాకిస్తాన్‌కు గణనీయమైన సైనిక, ఆర్థిక సహాయాన్ని అందించింది. ఈ సంబంధం భారతదేశంతో అమెరి కా సంబంధాలపై ప్రభావం చూపింది. కోల్డ్ వార్ నాటి అమెరికా విదేశాంగ విధానంలో పాకిస్తాన్ ఒక కీలక భాగస్వామిగా మారింది. కొన్ని నివేదికలు, విశ్లేషణల ప్రకారం, పాకిస్తాన్ దశాబ్దాలుగా మిలిటెంట్ గ్రూపులకు మద్దతునిస్తూ, శిక్షణ ఇస్తూ వస్తోంది. ఇటీవల పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ మాట్లాడుతూ అఫ్ఘనిస్తాన్‌లో సోవియట్‌లకు వ్యతిరేకంగా , 9/11 అనంతర పరిణామాలలో అమెరికా కోసం తాము మిలిటెంట్ గ్రూపులకు మద్దతిచ్చామని అంగీకరించారు.

# బీఆర్ఎస్ నేతలు ఎంత తిట్టినా..

# కాంగ్రెస్ నేతల మౌనమెందుకు

**హైదరాబాద్:**ఎందుకోగానీ.. ఎన్నికల ముందు చూపించిన ఆ ఫైర్.. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ నేతల్లో కనిపించడం లేదు. అధికారం తెచ్చిన మత్తునో లేక.. మాకు ప్రజాబలం ఉందన్న ధీమానో కానీ.. అసలు ప్రతిపక్ష బీఆర్ఎస్ ను ధీటుగా కౌంటర్ ఇవ్వడం లేదన్న చర్చ రాజకీయవర్గాల్లో సాగుతోంది. తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ నేతల తీరు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నేతల విమర్శలపై పెద్దగా స్పందించకపోవడం రాజకీయ వర్గాల్లో ఆశ్చర్యం కలిగిస్తోంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు, జైలు నుంచి విడుదలైన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా కాంగ్రెస్ అధిష్టానంపైనా, ముఖ్యంగా రాహుల్ గాంధీపైనా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నా, కాంగ్రెస్ శిబిరం నుంచి గట్టి కౌంటర్ లేకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్‌లో జరగనున్న భారత్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ వస్తున్న నేపథ్యంలో కవిత "దారితప్పి వస్తున్న ఎన్నికల గాంధీకి స్వాగతం" అంటూ



ఎద్దేవా చేస్తూ చేసిన ట్వీట్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది. అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేశారని, ఇచ్చిన ఆరు గ్యారంటీల పరిస్థితి ఏమిటని, సీఎం మానవ హక్కులను మంటగలుపుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని, లాఠీ దెబ్బలు తిన్న హెచ్‌సీయూ విద్యార్థులను పరామర్శించాలని ఆమె తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇంతటి తీవ్రమైన విమర్శలు స్వయంగా రాహుల్ గాంధీపై వచ్చినా, తెలంగాణ కాంగ్రెస్ నాయకుల నుంచి చెప్పుకోదగ్గ స్థాయిలో ప్రతిస్పందన రాకపోవడం గమనార్హం.

బీఆర్ఎస్ నేతలు దూకుడుగా వ్యవహరిస్తూ, ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ అధినాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తున్నప్పటికీ, కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు సైలెంట్‌గా ఉంటున్నారు అనే ప్రశ్న తలెత్తుతోంది. దీని వెనుక అనేక కారణాలు ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇంకా తక్కువ సమయమే అయింది. ప్రభుత్వం పాలనపై దృష్టి సారించి, ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రయత్నిస్తోందని, ఈ క్రమంలో విపక్షాల విమర్శలకు ప్రతిస్పందిస్తూ సమయం వృథా చేసుకోవడం లేదని ఒక వాదన ఉంది. తమ పనితీరుతోనే ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ భావిస్తుండవచ్చు. ఇక ఓటమి తర్వాత ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ దూకుడుగా వ్యవహరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏదో ఒక రకంగా ఇరకాటంలో పెట్టాలని చూస్తోంది. నిత్యం విమర్శలు గుప్పించడం ద్వారా తమ ఉనికిని చాటుకోవడంతో పాటు, ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచాలని యత్నిస్తోంది.

### ఆ మంత్రుల ఫోన్లు సీఎం ట్యాప్ చేస్తున్నాడు..

## కేటీఆర్ సంచలన ఆరోపణలు



**హైదరాబాద్:**రాష్ట్రంలో హామీలను అమలు చేయడంలో పూర్తిగా కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. ఓ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి తమ కేబినెట్‌లోని మంత్రుల ఫోన్లను ట్యాప్ చేయడం దారుణమన్నారు. ప్రస్తుతం కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు హాట్‌టాపిక్‌గా మారాయి. మంత్రులంతా జాగ్రత్తగా ఉండాలని కేటీఆర్ సూచించారు. సీఎం రేవంత్‌కు తన పదవి ఎక్కడ ఊడిపోతుందో అని భయం పట్టుకుందని, ఈక్రమంలోనే మంత్రులందరి ఫోన్లను ట్యాంపింగ్ పెట్టినట్లు ఆరోపించారు. ఇక కాంగ్రెస్, బీజేపీ రెండు పార్టీల తీరు ఒక్కటేనని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విమర్శిస్తే.. బీజేపీ పెద్దలు ఆయనకు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి తెలంగాణ రాష్ట్రంలో కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. గతంలో తెలంగాణకు ఆర్ఎస్ బ్రదర్స్.. కాంగ్రెస్, బీజేపీ అని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఏ గ్రామంలో కూడా కాంగ్రెస్ ఇచ్చిన రుణమాఫీ పథకాన్ని అమలు చేయలేదని కేటీఆర్ అన్నారు. ఒకవేళ రుణమాఫీ వంద శాతం జరిగిందని నిరూపిస్తే.. తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. రేవంత్ ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం చేస్తుండగా.. మంత్రులు రాష్ట్రాన్ని దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. కొందరు పెద్దల ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారని కేటీఆర్ ఆరోపించారు. మోసపూరిత హామీలతోనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడిప్పుడే ప్రజలకు వాస్తవాలు తెలుస్తున్నాయని, కేసీఆర్ సర్కార్ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు.

### భారత్ సమ్మిట్‌లో రాహుల్ గాంధీ

## సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్:**తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భారత్ సమ్మిట్ 2025 నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. శుక్రవారం ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో 100 దేశా లకు చెందిన 450 మంది ప్రముఖులు పాల్గొన్నారు. సమ్మిట్ చివరి రోజున ఈ గ్లోబల్ కాన్ఫరెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై మండిపాటు వ్యక్తం చేశారు. రాహుల్ మాట్లాడుతూ.. ' ప్రపంచ వ్యాప్తంగా రాజకీయాలు ఎంతో మారిపోయాయి. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవు. విపక్షాలను అణగదొక్కడమే అధికార పార్టీకి పనైపోయింది.

# పాకిస్థాన్ గింతంత దేశం..

**జమ్ముకశ్మీర్ :**జమ్ముకశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దేశవ్యాప్తంగా ప్రజలు ప్రతీకార జ్వాలతో రగిలిపోతున్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ను దెబ్బకు దెబ్బ తీయాలన్న కసితో భారత్ ఉంది. సరిహద్దుల్లో పరిస్థితి నివురు గప్పిన నిప్పులా ఉంది. యుద్ధం ఏ క్షణమైనా మొదలయ్యే అవకాశం ఉన్నట్లు నిఘా వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించడం కష్టంగా మారింది. అటు ప్రధాని మోదీ ఇటీవల మాట్లాడుతూ ఉగ్రవాదులను మట్టిలో కలిపేస్తామని శపథం చేశారు. ఇక పాకిస్థాన్ పై రివెంజ్ తీసుకోవాలని సోషల్ మీడియా శివాలెత్తుతోంది. ఈ క్రమంలో మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత చోటుకున్నాయి. పాకిస్థాన్ పై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. పదేళ్ల



క్రితమే ఆయన పాకిస్థాన్ బుద్ధిని గ్రహించారు. ఆ దేశంపై మండిపడుతూ అసెంబ్లీలో వ్యాఖ్యలు చేశారు. అయితే తాజాగా పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఆ వీడియో ఒక్కసారిగా బయటకు వచ్చింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో ఈ వీడియో వైరల్ అవుతోంది. కేసీఆర్.. గతంలో సీఎంగా ఉన్నప్పుడు పదేళ్ల క్రితం అసెంబ్లీలో మాట్లాడిన మాటలివి.'పాకిస్తాన్ దేశం భౌగోళికంగా, సైన్యం పరంగా మన దేశం కన్నా చాలా చిన్నది.. కశ్మీర్ లో ఎప్పుడు ఏదో గొడవ పెడతా ఉంటది.. మనం ఎక్కడ.. మన సంఖ్య ఎక్కడ.. రోజూ ఏదో గొడవ చేస్తా ఉంటాది. బోర్డర్ లో సైనికులను చంపుడు. ఇది దేశ సమస్య. రక్షణ సమస్య. మేము సపోర్ట్ చేస్తాం. అయినా కేంద్రం వెనకడుగు వేస్తోంది. భారత్ తలచుకుంటే పాకిస్తాన్ పని క్షణంలో పూర్తవుతుందని' అప్పట్లో కేసీఆర్ పేర్కొన్నారు. కేంద్రం పాకిస్థాన్ పై చూసీచూడనట్లు వ్యవహరిస్తుందని ఈ మేరకు కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

# సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు.శనివారం పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు... ఎప్పుడు,ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు.ప్రభుత్వ అభివృద్ధి



పథకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న భూమి వివాదాలు సైతం పెద్ద సమస్యగా తలెత్తే ఆవకాశం వుంటుంది కాబట్టి స్దానిక అంశాలపై పూర్తి అవగాహన వుండాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం స్దానికులకు అవగాహన కల్పించి ప్రోత్సాహించాలని అన్నారు.విజబుల్ పోలీసింగ్,పోలీస్ పెట్రోలింగ్ మరింత పకడ్బందిగా అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. సున్నిత అంశాలపై తగు జాగ్రత్తలుతీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రాత్రివేళలో నిర్మానుష్య ప్రాంతాలలో గస్తీ పెంచాలని, పలు ప్రాంతాలలో ఆసాంఘీక కార్యాకాలపాలపై క్షేత్రస్ధాయిలో దృష్టి పెట్టాలని ఆదేశించారు. రాత్రి సమయంలో ఏటీఎం సెంటర్లు, బ్యాంకులను సందర్శించాలని, బస్టాండు, రైల్వే స్టేషన్ల పరిసరాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ రవీందర్ రెడ్డి,సిఐ స్వామి పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు



**పజా ప్రతినిధి తిరుపతి జిల్లా:** కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున కర్గే ఆదేశాల మేరకు పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి అధ్యక్షతన విజయవాడ కన్వెన్షన్ సెంటర్ నందు పిసిసి కార్యవర్గం మరియు జిల్లా అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కాంగ్రెస్ పార్టీ యొక్క పునర్నిర్మాణం లో భాగంగా కాంగ్రెస్ పార్టీని ప్రజలకు ఏ విధంగా చేరువ చేయాలి అని మరియు నేడు భారతదేశంలో ప్రతిరోజు భారత రాజ్యాంగం కూని జరుగుతుందని నేడు అమిత్ షా రాజ్యాంగం నడుస్తోందని ప్రజలకు రాజ్యాంగం యొక్క ఆవశ్యకతను తెలియజేసే భారత రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం కార్యక్రమం పై దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట నరసింహులు, నెల్లూరు జిల్లా ఇన్చార్జి గోపాల్ రెడ్డి, తిరుపతి సిటీ అధ్యక్షులు చిట్టిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ట్రంపు దూకుడు- భారత్ పై ప్రభావం" అంశంపై రేపు జరిగే సదస్సును జయప్రదం చేయండి!.....




**ప్రతినిధి తిరుపతి జిల్లా:**ప్రెస్ మీట్ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పిలుపు!!మే నెలలో 8 నుండి 10వ తేదీ వరకు తిరుపతిలో జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా రేపు ఉదయం 10 గంటలకు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో "ట్రంపు దూకుడు–భారత్ పై ప్రభావం అనే అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు నేడు యశోద నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు తెలిపారు.ఈ సదస్సుకు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. రెండవసారి ట్రంపు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ఆ దేశంలో ట్రంప్ విధానాలుకు వ్యతిరేకంగా దాదాపు 6 లక్షల మంది నిరసనలు చేపట్టారని గుర్తు చేశారు. అమెరికా ఆర్థిక లోటును పూడ్చుకోవడానికి దాదాపు 75 దేశాలపై సుంకాలను భారీగా ట్రంప్ పెంచాడని, ఈ ప్రభావం భారత్ పై కూడా ఉంటుందని అన్నారు. ట్రంప్ విధానాల పై మోడీ కనీసం స్పందించుకోవడం అన్యాయం అన్నారు. రేపు జరిగే సదస్సుకు పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, మేధావులు పాల్గొనాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి కె వేణుగోపాల్, నగర నాయకులు టి సుబ్రమణ్యం, పి. బుజ్జి తదితరులు పాల్గొన్నారు..కే వేణుగోపాల్ సిపిఎం నగర కార్యదర్శి..

# సమాజ హితం కోసం కృషి చేయాలి

**ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో రామ్‌లి రెడ్డికి ఆత్మీయ సన్మానం.**



**మనప్రజాప్రతినిధి//హుజుర్ నగర్ :** సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హుజూర్ నగర్ బార్ అసోసి యేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి అన్నారు. శనివారం ఇండియన్ జర్నలిస్ట్ యూని యన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సామల రాంరెడ్డికి ఆత్మీయ సన్మానం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూర్ నగర్ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు మేధావులు, జర్నలిస్టులు, యువత అందరూ సహకరించాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. హుజూర్ నగర్ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు పరస్పరం సహకరించు కోవాలన్నారు. జర్నలిస్టులకు న్యాయ వ్యవస్థ పూర్తిగా అండగా ఉంటుందన్నారు. సమాజ శ్రేయ స్సు కోసం పని చేసే ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోల నాగేశ్వరరావు యూనియన్ ప్రతినిధి వర్గం నరేందర్ రెడ్డి, బసవోజు శ్రీనివాస చారి,షేక్ జానీ పాషా,ఆర్ పి గౌడ్,కీత రామనాథం ఇట్టి మల్లరామకృష్ణ పాల్గొన్నారు.

# ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

**జిల్లా కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు సూర్య వర్మ**



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా :**ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు, రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ సూర్య వర్మ తెలిపారు. తోర్నాల, రావురూకుల గ్రామాల్లో వడ్లు తడిసి పోయాయని తెలుసుకొని రైతులను పరామర్శించి, అధికారులతో మాట్లాడి వెంటనే రైతులను ఆదుకునే ప్రక్రియా ప్రారంబించాలనీ కొరారు.

# మెదక్ పట్టణంలో కుల బహిష్కరణ

**జిల్లా ఎస్పీకి , జిల్లా కలెక్టర్, ఆర్డిఓ,మెదక్ ఎమ్మెల్యే,మానవ హక్కుల కమిషన్ లకు బాధితుల ఫిర్యాదు**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 26:**మెదక్ :ఏప్రిల్ 26: మెదక్ పట్టణంలో కుల బహిష్కరణ గురించి శనివారం నాడు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి బాధితులు ఫిర్యాదు చేశారు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణానికి చెందిన వనం శ్రవణ్ కుమార్, కండెల కవిత గత రెండు సంవత్సరాల నుంచి ప్రేమించుకుంటున్నారని, ఆ క్రమంలో వాళ్ళిద్దరు ఇంటి నుండి వెళ్లిపోగా కవిత, శ్రవణ్ కుమార్ తల్లిదండ్రులు మెదక్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిని తీసుకువచ్చి పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రుల పూచికత్తుపై ఇంటికి పంపించడం జరిగింది అన్నారు. ఆ తర్వాత ఈనెల15వ తారీఖు నాడు ఎవరికి చెప్పకుండా శ్రవణ్ కవిత మరోసారి ఇంటి నుంచి వెళ్ళిపోతూ ఇంట్లో లెటర్ పెట్టి వెళ్లినట్లుగా ఫిర్యాదు లో తెలిపారు. అనంతరం కండెల కవిత కుటుంబీకులు శ్రవణ్ కుమార్ తల్లిదండ్రుల కుటుంబం పై దుర్భాషలాడుతూ కాలనీలోని కుల బహిష్కరణకు పిలుపు నివ్వడంతో వారి ఇంటికి కాలనీవాసులు కానీ కులస్తులు గాని రాకపోవడం పట్ల మనస్థాపానికి గురై జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి ఫిర్యాదు చేశామని తెలిపారు. మెదక్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసిన వారి తీరు మారకపోవడం పట్ల బాధితులు జిల్లా ఎస్పీ సహకారం అందించాలని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు ఈ సమస్యపై పోలీస్ ఉన్నత అధికారులు స్పందించి సమస్య పరిష్కారమయ్యే విధంగా కృషి చేయాలని ఆశిస్తున్నట్లు బాధితులు గోడు వెలిబుచ్చారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో లేకపోవడంతో సూపర్డెంట్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.

# దేశ భద్రత కోసం కృషి క్రాంతి కీస్ అకాడమీ నుంచి నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు సహాయం

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్:**దేశాన్ని దుఃఖానికి గురిచేసిన కాశ్మీర్ ఘటనపై గాఢ సంతాపం తెలియజేస్తూ, క్రాంతి కీస్ అకాడమీ గ్రూప్స్ వ్యవస్థాపకుడు పిఎస్ఆర్ క్రాంతి తన బాధ్యతను నిరూపించుకున్నారు. జాతీయ రక్షణ నిధి (నేషనల్ డిఫెన్స్ ఫండ్)కు రూ.11 వేలు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దేశం అత్యంత క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నప్పుడు ప్రతి పౌరుడిగా తగిన పాత్ర పోషించడం మన కర్తవ్యం. ఇది కేవలం కాశ్మీర్ పై దాడి మాత్రమే కాదు, భారతదేశం పై చేసిన దాడి. విరాళం ఇవ్వడం అంటే భద్రతాబలగాల పట్ల మన ప్రేమ, బాధ్యత, ఐక్యతను చాటడం" అని పేర్కొన్నారు.ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వీరులకు గౌరవార్పణగా తనవంతు సహాయాన్ని అందించానని తెలిపారు. ప్రజలందరూ తమ సామర్థ్యం మేరకు నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు మద్దతుగా ముందుకు రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా, త్వరలో విద్యార్థులతో కలిసి దేశం కోసం ప్రత్యేక ప్రార్థన సభ, ఐక్యతా సంతకం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో స్కూలు డైరెక్టర్ లావణ్య, ప్రిన్సిపాల్ కల్యాణి, సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




# ప్రపంచ పశువైద్య అధికారుల దినోత్సవం

**శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**జిల్లా కలెక్టరేట్ లో శనివారం ప్రపంచ పశు వైద్యుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డితో పాటు సంయుక్త సంచాలకులు పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మీ సేవలు అమూల్యమైనవి "పశు సంపద దేశానికి వెన్నెముక లాంటిదని,పశు సంక్షేమ అభివృద్ధి లో పశువైద్యుల పాత్ర అనన్యసామాన్యం– మీ సేవలు అపూర్వం మన్నారు. పశు సంక్షేమం కోసం మీరు చేస్తున్న కృషికి చాలా గొప్పదని, మూగ జీవులకు సేవా చేయడంలో మీకున్న సమయస్ఫూర్తి గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ పశువులకు ఉపయోగపడే శాస్త్రాన్ని చదివి మూగ జీవులకు సేవ చేసే అవకాశం మీకు లభించడం దానిని మీరు వృత్తి పరంగా కాకుండా సహృదయంతో వృత్తి ధర్మాన్ని పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా వైద్యులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి మెమెంటో జ్ఞాపిక ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో మామ్నూర్ వెటర్నరీ కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్ డా..వంశీ కృష్ణ డా..బాలజీ, డా.. బి. ఎన్.రెడ్డి డా..వెంకటేశ్వర్లు జిల్లా లోని వెటర్నరీ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు

**-ప్రవేట్ పాఠశాలకు దీటుగా సర్కారు బడి**
**సర్కారు బడిని బలోపేతం చేద్దాం**
**-జిల్లా విద్యాధికారి ఈ శ్రీనివాస్ రెడ్డి**



**మనప్రజాప్రతినిధి//దినపత్రిక, చేర్యాల, జనగామ:**చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో బడిబాటలో భాగంగా పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రవేట్ పాఠశాలకు దీటుగా సర్కారు బడిని బలోపేతం చేయాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు సర్కారు బడిలో ఉన్న సౌకర్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సలాక్ పూర్ గ్రామంలో ఈత కోసం వెళ్లి నీటిలో మునిగి విద్యార్థి మృతి





**మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:** మద్దూర్ మండలం సలాక్ పూర్ గ్రామంలో ఈత కొట్టడానికి వెళ్లి నీటిలో మునిగి విద్యార్థి మృతి చెందిన సంఘటన సలాక్ పూర్ గ్రామంలో జరిగినది శనివారం మధ్యాహ్నం ఈత కోసం స్నేహితులతో కలసివెళ్లి నీటిలో మునిగి బింగి అఖిల్ అనే విద్యార్థి మృతి చెందాడు వివరాల్లోకెళితే చేర్యాల మండల కేంద్రంలోని పెద్దమ్మ గడ్డకు చెందిన బింగి అఖిల్ అతని కుటుంబం తన మేనమామ గ్రామమైన మర్మములకు పండుగ నిమిత్తం వెళ్లారు ఈత కోసం తన స్నేహితులతో కలసి సలాక్ పురం గ్రామంలోని బావిలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు విషయం తెలుసుకున్న బంధువులు పోలీస్ వారికి సమాచారం ఇవ్వగా పోలీసు వారు గ్రామస్తులతో కలసి బావిలో నుండి విద్యార్థి శవాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం చేర్యాల ఆసుపత్రికి తరలించారు ఇదే విషయమై మద్దూరు ఎస్సై నీ వివరణ కోరగా బంధువుల ఇంటికి పండుగ కోసం వచ్చిన బింగి అఖిల్ స్నేహితులతో ఈత కోసం వెళ్లి బావిలో పడి చనిపోయాడని అన్నారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు ఎండాకాలం విద్యాసంస్థల సెలవులు వలన యువకులు, పిల్లలు సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాలు కోల్పోతున్నారని దయచేసి తల్లిదండ్రులు పిల్లలను ఎక్కడికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు

# మకర తోరణం ఏర్పాటుకురూ.50 వేలు వితరణ, డాక్టర్. ఇమ్మడి ప్రసాద్ వితరణ రూ. 50 వేలు






**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 26:**సత్తుపల్లిలో పాత సెంటర్లో గల వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ. 50 వేలు ఖర్చుతో పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రసాద్, పుష్పవతి దంపతులు మకర తోరణం ఏర్పాటు చేయించారు. దీనిని శనివారం ఆలయ కమిటీ నిర్వాహకుల ద్వారా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేశారు. పట్టణ ప్రముఖులు ఇమ్మడి రంగారావు తరపున తన కుమారుడు డాక్టర్ ప్రసాద్ ఈ విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా దాతలు ఇమ్మడి రంగారావు, ప్రసాద్, పుష్పావతి లను ఆలయ కమిటీ నిర్వాహకులు చల్లగుళ్ళ శ్రీనివాస్, దోసపాటి ప్రసాద్ అభినందించారు.

# జాడ లేని మిషన్ భగీరథ నీళ్లు.......

**గత వారం రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు లేక గ్రామాలలో జనాలు తల్లడిల్లి పోతున్న జనాలు.**




**మన ప్రజాప్రతినిధి// తెలంగాణ:**వేసవి కాల సమయం అయినందున జనాలు మంచి నీరు లేక అలమటిస్తున్నారు.గత ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు వచ్చినా ఏ కాలము అయినా నీరుకు ఇబ్బంది లేకుండా ఎడతెరుపు లేకుండా మిషన్ భగీరథ నీళ్లు ఇండ్లలోకి వచ్చేవి అని జనాలు మొరపెట్టుకుంటున్నారు. ఒక్కరోజు నీళ్లు వస్తే మళ్ళీ వారం రోజులు నీళ్లు వచ్చే ప్రసక్తే లేదన్న టుగా అధికారులు వ్యవహరిస్తున్నారని, ఇప్పు డు నీళ్లు ఒక్క బిందె పట్టుకుందంమంటే వచ్చే పరిస్థితి కనబడలేదు దీనికి కారకులు ఎవరు ? దీన్ని పట్టించుకునే నాధుడు లేడా అని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిషన్ భగీరథ నీళ్ల పంపిణీ విషయం లో ఇలాంటి పరిస్థితులు మళ్లీ రాకుండా చూడాలని, అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇదంతా జరుగుతుందని, మిషన్ భగీరథ నీళ్ల సౌకర్యం తెలంగాణకు అమృతం లాంటిదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలుగూరి వల్లపురెడ్డి గారు అన్నారు.అధికారులు ఇప్పటికైనా స్పందించి ఇలాంటి నిర్లక్ష్య ధోరణి ఇంకోసారి జరగకుండా చూడాలని అధికారులను కోరారు.

# ఏనుగుల దాడిలో రైతు మృతి.....

**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా..:**తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన 72 ఏళ్ల శ్రీ ఆర్.సిద్ధయ్య ఏనుగులు దాడిలో దుర్మరణం పాలవడం తీవ్ర బాధాకరం. ఆయన మృతికి సంతాపం వెల్లడిస్తూ కుటుంబ పెద్దను పోగొట్టుకున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.10 లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలని నిర్ణయించడమైనది.ఏనుగుల సంచారాన్ని, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఇటువంటి ఘటనలు జరగడం దురదృష్టకరం. భవిష్యత్తులో ప్రజలకి వన్యప్రాణుల నుంచి, వన్య ప్రాణులకు ప్రజల నుంచి అవాంఛనీయ పరిస్థితులు రాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటామని తెలియజేస్తూ, శ్రీ సిద్ధయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

# ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు

### ుహన్మకొండ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయని, ఆ జాబితాను రద్దు చేయాలని గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గుంపుల రణధీర్ రెడ్డి శనివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు పిర్యాదు చేశారు. సీతంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులం గ్రామ పంచాయతీలో కార్యదర్శి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసుకొని 20 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి అట్టి తీర్మానంపై కమిటీ సభ్యులను సంతకాలు చేశామని తెలిపారు. ఇటీవల తనకు తెలియకుండా రెండవసారి 24 మంది లబ్ది దారులతో కూడిన మరో జాబితాను ఎంపీడీఓ కు సమర్పించారని తెలిపారు. రెండవ జాబితాలో తన సంతకాన్ని మరొక్కరు ఫోర్జరీ చేశారని పిర్యాదులో పేర్కొన్నారు. లబ్ధి దారులను తప్పుదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆ జాబితాను రద్దు పరచాలని రణధీర్ రెడ్డి పిర్యాదులో పేర్కొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో

# చిత్రం విశ్వనాథం గెలుపు



**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**ఏప్రిల్ 25 శుక్రవారం జరిగిన సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నేరేడుచర్లకు చెందిన ప్రముఖ న్యాయవాది చిత్రం విశ్వనాథ్ తమ సమీప ప్రత్యర్థి సీనియర్ న్యాయవాది కొణతం శ్రీనివాసరెడ్డి పై 49 ఓట్లతో చరిత్రాత్మక విజయం సాధించారు.అదేవిధంగా భార్ సోసియేషన్ అధ్యక్షులుగా సామల రామిరెడ్డి ఉపాధ్యక్షులుగా జక్కుల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా చనగాని యాదగిరి, జాయింట్ సెక్రటరీగా, కొట్టు సురేష్. గేమ్స్ మరియు కల్చరల్ సెక్రటరీగా గొల్ల గోపు నవీన్, ట్రెజరర్ గా వి. జి. కె .మూర్తి. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా మరో ఐదుగురు సభ్యులు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన భారసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి శ్రీ చిత్రం విశ్వనాథ్ నేరేడుచర్లలో స్థానికంగా పత్రిక విలేకరులతో మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రామిరెడ్డి గారికి మరియు హుజూర్నగర్ కోర్టు సీనియర్ ,జూనియర్ న్యాయవాదులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు ,అభినందనలు తెలియజేశారు.

# మరణించిన ఫ్రాన్సిస్ పోప్ కి శ్రద్ధాంజలి

### కొలంబో నర్సింగ్ కాలేజి డైరెక్టర్ ఫాదర్ సంపత్ కుమార్



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**హన్మకొండ జిల్లా కాజీపేట ఫాతిమా నగర్‌లో ఉన్న ఫాదర్ కొలంబో నర్సింగ్ కాలేజిలో గత మూడు రోజుల క్రితం మరణించిన రోమన్ కథోలిక అత్యున్నత జగద్గురువు ఫ్రాన్సిస్ పోప్ కి శనివారం శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా నర్సింగ్ కాలేజి డైరెక్టర్ ఫాదర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, ఫ్రాన్సిస్ పోప్ గొప్ప మానవత విలువలు గల వ్యక్తి అని, ప్రజల కోసం ఎపుడు పరితపిస్తూ మానవ సేవే మాధవ సేవా తన పరమావధిగా జీవిస్తూ, తన జీవితంలో మతం అంటే మానవత్వం అని చాటి చెప్పిన వ్యక్తి అని వారి సేవలను ఘనంగా కొనియాడారు. ఈ ఆధ్యాత్మిక శ్రద్ధాంజలి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఆంథోనీ లూర్ధు మేరీ, బోధన సిబ్బంది సుష్మిత, ప్రవళిక, రమ్య, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుపతిలో అవినాష్ ఆధ్వర్యంలో

# తైక్వాండో బెల్ట్ ప్రమోషన్ టెస్ట్







**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా.:**తిరుపతి పట్టణంలోని బైరాగి పట్టడు సమీపంలోని గిరిజన భవన్ లో తైక్వాండో బెల్ట్ ప్రమోషన్ టెస్ట్ లు ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవినాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ తిరుపతి నగర పాల పార్టీ అధ్యక్షులు శంకర్ నారాయణ (చిన్న బాబు), డి ఎస్ డి ఓ సయ్యద్, తెలుగుదేశం పార్టీ మండల ట్రెజరర్ హేమ, టైక్వాండో కోచ్ బాలకృష్ణన్, చంద్రగిరి భారతీయ జనతా పార్టీ నాయకులు డి.వి.రమణ హాజరవడం జరుగుతుంది. కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ చిన్నారులు చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులో పిల్లలు ఇలాంటి క్రీడలలో పాల్గొనడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం కు దోహదం పడుతుందని వారు తెలిపారు. అనంతరం క్రీడాకారులకు ప్రమోషన్ బెల్ట్ ఇవ్వడం జరిగింది. చివరిగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారిని సన్మానించి మెమెంటో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, టైక్వాండో కోచ్ లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# భూ సమస్యల పరిష్కారానికే భూ ఆధార్

### ...భారతి అవగాహన సదస్సు
### ...భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం
### ...జిల్లా కలెక్టర్ మను చౌదరి







**మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుక్కునూరు పల్లి మండల్:**భూ సమస్యలను తక్షణ పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం 2025 అన్ని వర్గాలకు అనుకూలంగా రూపొందించిందని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. శనివారం కుంకునూర్‌పల్లి,కొండపాక మండల కేంద్రంలలోని రైతు వేదికలలో నిర్వహించిన భూ భారతి అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో భూ సమస్యలతో ప్రజలు ఎదుర్కొన్న అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ మేధావులతో, ప్రజలతో చర్చించి చట్టాన్ని రూపొందించరాని తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా సాదా బైనామాలు, వారసత్వ భూ సమస్యలు, రెవెన్యూ రికార్డుల్లో పొరపాట్లు, అక్రమ భూకబ్జా వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. భూముల హద్దులను ఖచ్చితంగా నిర్ధారించేందుకు భూ దార్ కార్డ్ని తీసుకొచ్చినట్టు తెలిపారు. దీనివల్ల భూ ఆక్రమణలను అడ్డుకోగలమన్నారు.ఈ చట్టం ప్రకారం అధికారుల నిర్ణయాలపై అప్పీల్ చేసుకునే వెసులుబాటును కల్పించామని, ఇప్పుడు రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని వివరించారు. గతంలో ధరణి వ్యవస్థలో ఉన్న పరిమితులను అధిగమించామని చెప్పారు.గ్రామ స్థాయిలో పట్టాదారు రికార్డులు, రైతు డాక్యుమెంట్లు సులభంగా పొందే విధంగా ఈ చట్టం ద్వారా నూతన విధానాలు తీసుకొచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ బట్ట పరశు రాములు,మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్, ఎంపీడీవో, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# బాలల పై జరుగుతున్న లైంగిక దోపిడీని నిరోధించడానికి మత పెద్దల పాత్ర ముఖ్యం

### బిషప్ జన్ను ఇర్మియా



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ ఇండియా ఫౌండేషన్ సహకారంతో వరంగల్ లోని పైడిపల్లి గ్రామం నందు కల్వరి బైబిల్ చర్చి లో సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన వరంగల్ త్రినగర పరిధిలోని క్రైస్తవ పాస్టర్స్ కు కమ్యూనిటీ పెద్దలకు మరియు టీచర్స్ కు బాలలపై జరుగుతున్న లైంగిక దోపిడీని నిరోధించడంలో మత పెద్దల పాత్ర అనే అంశం పైన అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది ఈ సదస్సుకు హాజరైన బిషప్ జన్ను ఇర్మియ మాట్లాడుతూ ప్రస్తుతం బాలల హక్కుల ఉల్లంఘన జరుగుతుందని, బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా మరియు బాలలను అనేక రకాలుగా లైంగిక దోపిడీలకు ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ రూపంలో గురి చేయడం జరుగుతుందని దీన్ని నిర్మూలించడం కొరకు ప్రజల్లో తల్లిదండ్రులకు, పిల్లలకు అవగాహన కలిగించాలని ఎవరైనా బాధిత కుటుంబాలు ఉన్నట్టయితే వారిని చేరదీసి సరైన చర్యలు తీసుకోవాలని ఒకవేళ పిల్లల హక్కులకు భంగం కలిగిన బాలలపై లైంగిక దాడులకు ఎవరైనా ప్రయత్నం చేసిన అటువంటి సమస్యలను గుర్తించి చైల్డ్ లైన్ 1098 లేదా పోలీసు 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు బాలలపై జరుగుతున్న లైంగిక దోపిడీలు నిరోధించడంలో క్రైస్తవ మత పెద్దలకు పాస్టర్లకు సామాజిక బాధ్యత ఉందని పాస్టర్ కే నరేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫైనాన్స్ మేనేజర్ యం. అజయ్ కుమార్, ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, పాస్టర్ల సహవాసం బాధ్యులు జూపాక యాకోబ్, ఎర్రోళ్ల ప్రభాకర్, స్థానిక పాస్టర్ ఏ.రవి పాల్, దామెర శ్యామ్, వరంగల్ మూడో డివిజన్ నుండి సుమారు 80 మంది దైవ సేవకులు, పాస్టర్లు నాయకులు సువార్తికులు పాల్గొనడం జరిగింది.

# ఎండ తాపానికి అల్లాడుతున్న ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

### వ్య.కా.సం. నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి



**పాలక వీడు (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**ఎండ తాపానికి అల్లాడుతున్న వ్యవసాయ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.శనివారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలంలోని దేవ్లా తండా లో పనిచేస్తున్న ఉపాధి కూలీలను పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విపరీతంగా ఉన్న ఉష్ణోగ్రతలు దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు నీడ కోసం టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను,మజ్జిగ ప్యాకెట్, మంచినీళ్లను అందుబాటులో ఉంచాల్సి ఉండగా కూలీలకు ఎలాంటి సౌకర్యం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరును ఆయన దుయ్యబట్టారు ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది వడదెబ్బతో మృతిచెంది ఉన్నారని అయినప్పటికీ ప్రభుత్వ అధికారులకు ఏమి పట్టడం లేదని ఉపాధి కూలీల ప్రాణాలు గడ్డిపోచతో సమానంగా చూస్తున్నారని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఉపాధి కూలీల పట్ల వారి ఆరోగ్యం పట్ల వారి జీవిత భద్రత పట్ల ఎలాంటి బాధ్యత లేనట్లుగానే ప్రవర్తిస్తున్నారని పొట్టకూటి కోసం ఎర్రటి ఎండల్లో కూలీ పని చేస్తున్న వయోవృద్ధులను వికలాంగుల గర్భవతులను వారి బాధలను ప్రభుత్వం పట్టించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల పట్ల కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తున్న విషయాన్ని ప్రజలందరూ గమనించాలని ఆయన కోరారు వడదెబ్బతో మృతి చెందిన ఉపాధి కూలీలకు పది లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని అనారోగ్యం పాలన పడ్డ వారికి రెండు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఆయన వెంట పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య వ్యవసాయ కార్మిక సంఘం పాలక వీడు మండల అధ్యక్షులు గొట్టే నాగయ్య, ఉపాధి కూలీలు సత్యం, శ్రీనివాస్ సత్యనారాయణ, పి వెంకటేశ్వర్లు, కే అంజయ్య గొట్టే సైదులు, మరియమ్మ, వెంకటమ్మ పద్మ పాల్గొన్నారు

# త్వరలో టి డబ్ల్యూ జే రాష్ట్ర మహాసభలు

### టిడబ్ల్యూజెప రాష్ట్ర అధ్యక్షులు
### బానోతు వెంకట్ నాయక్



**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**శనివారం కాకతీయ హెూటల్ లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ముఖ్య కార్యకర్త సమావేశం హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హుస్సేన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకన్న నాయక్ పాల్గొని మాట్లాడుతూ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ త్వరలో రాష్ట్ర మహాసభలు జరుగుతుందని రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ జర్నలిస్టులు అందరూ ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలలో గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేకంగా గుర్తింపు ఇవ్వాలని వారికి సంక్షేమ పథకాలు అందేవిధంగా చూడాలని ఇప్పుడిప్పుడే మీడియా రంగం వైపు వస్తున్న ట్రైబల్ జర్నలిస్టులకు ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరారు. హరిత కాకతీయ లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో పలు తీర్మానాలు చేసి రానున్న రోజుల్లో ట్రైబల్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఐటీడీఏ ద్వారా ప్రతి గిరిజన జర్నలిస్టులకు ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్నటువంటి వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వెనుకబడిన ప్రతి గిరిజన జర్నలిస్టుకు ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజుల్లో రాష్ట్ర మహాసభలో పలు తీర్మానాలు వేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ భగవాన్ నాయక్. రాష్ట్ర కోశాధికారి తేజావత్ బీముడు నాయక్. క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ ఏకాంబరం మహిళా విభాగం కన్వీనర్ భూక్య సునీత నాయక్ కళ్యాణి లావుడియా రాజు నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లావుడియా రాము నాయక్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు తేజావత్ రవి నాయక్ ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మణ్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేందర్ ములుగు జిల్లా అధ్యక్షులు బానోత్ వెంకన్న సునీల్ నాయక్ సుధాకర్ నాయక్ కురుస చంటి చిరంజీవి జనగామ జిల్లా అధ్యక్షులు అశోక్ నాయక్ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రామ్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు బానోత్ నరసింహ భూక్యా మంగీలాల్ నరసింహ అజ్మీర వెంకటేష్ భూక్య మోహన్ నాయక్ లకావత్ సుమన్ నాయక్ బానోత్ రామన్న నాయక్, భూక్యా శ్రావణ్ నాయక్, ఇస్లావత్ నరేష్, దేవేందర్ రాజేందర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు యాకుబ్ నాయక్, ప్రమోద్ నాయక్, బోడ శ్రీను, సుధాకర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం
### ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు
### చేసేవారు పోలీస్ వారికి సమాచారం
### అందించండి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా:**
వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊరెల్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై దయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలి.

## 'మేం సిద్ధం.. ఏ భూమి కాదు దూరం భారత సైన్యం రణ గర్జన



"దేనికీ భయపడం.. ఏ శక్తీ మమ్మల్ని ఆప లేదు.. ఏ భూభాగమూ మాకు దూరమైంది కా దు.. క్లిష్టమైనది కాదు.. మే సిద్ధం.. ఎప్పుడూ సిద్ధమే"భారత సైన్యం రణ గర్జన ఇది.. పెహల్గామ్ దారుణం తర్వాత ప్రతి భారతీయుడి రక్తమూ మరుగుతోంది.. కులమత వర్గ ప్రాంతాలకు అతీతంగా అందరిదీ ఒకటే డిమాండ్.. ప్రతీకారం తీర్చుకోవాలని.సింధూ జలాల ఒప్పందం రద్దు.. నియంత్రణ రేఖ వెంట పహారా పటిష్ఠం.. మరోవైపు కశ్మీర్ లోనే ఉగ్రవాదుల గాలింపు ముమ్మరం.. పాక్ జాతీయులను గుర్తించి పంపించి వేయాలంటూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు. పాకిస్థానీలకు జారీ చేసే 14 రకాల వీసాల రద్దు.. పారామిలిటరీ బలగాలకు సెలవులు రద్దు .. ఇలా ఒకటేమిటి...? ఒకదాని వెంట ఒకటి చర్యలు వేగంగా జరుగుతున్నాయి.అటు పాకిస్థాన్ లోనూ వణుకు పుడుతోంది. భారత్ ఎప్పుడు తమవైపు విరుచుకుపడుతుందోనన్న భయం ఉన్నప్పటికీ.. మేకపోతు గాంభీర్యం నటిస్తోంది. మరోవైపు పాక్ నేతలు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తుండగా.. వారి సైన్యానికి మాత్రం మనసులో భయం పట్టుకుంది.ఈ నేపథ్యంలోనే భారత ఆర్మీ పోస్ట్ చేసింది. ఇప్పటికే నేవీ తన సంసిద్ధతను తెలియజేయగా.. ఇప్పుడు ఆర్మీ కూడా కదన కుతూహలం వ్యక్తం చేసింది.అసలే పాకిస్థాన్ తో మూడు యుద్ధాలలో గెలిచిన ధైర్యం.. ప్రజల ప్రాణాలు కోల్పోవడంతో మరుగుతున్న రక్తం.. ఈ నేపథ్యంలో తాము ఎలాంటి పరిస్థితులకైనా భయపడేది లేదని.. ఎవరూ తమను ఆపలేరని పోస్ట్ చేసింది.అంతేకాకుండా ఏ భూభాగమూ తమకు దూరం కాదు అంటూ పరోక్షంగా పాకిస్థాన్ అంతకుమించి పాక్ ఆక్రమిత కశ్మీర్ ను కూడా టార్గెట్ చేస్తామనే పరోక్షహెచ్చరికను జారీచేసింది. ఏదీ క్లిష్టమైనది కాదు.. మేం ఎప్పుడూ సిద్ధమే అని ప్రకటించడం వెనుక పరిస్థితులు ఎంత క్లిష్టంగా ఉన్నా ముందుకే వెళ్తామని ప్రకటించింది.

## ఇక్కడ చనిపోయిన వారిని బంధువులే తింటారు



**కొరియా:**ఈ భూమి మీద పుట్టిన ప్రతి ఒక్కరూ మరణించక తప్పదు. మృత్యువు ఒక శాశ్వత సత్యం.. దానిని ఎవరూ తప్పించుకోలేరు. ఒక వ్యక్తి మరణించినప్పుడు అతనికి అంత్యక్రియలు నిర్వహిస్తారు. అయితే ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో అంత్యక్రియలకు సంబంధించిన రకరకాల ఆచారాలు ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఈ ఆచారాలు వింతగా ఉంటాయి. వాటి గురించి ఈ కథనంలో వివరంగా తెలుసుకుందాం.టిబెట్‌లో బౌద్ధమతస్తుల అంత్యక్రియల పద్ధతి చాలా ప్రత్యేకంగా ఉంటుంది. ఇక్కడ ఎవరైనా చనిపోతే వారి అంత్యక్రియలను ఆకాశంలో నిర్వహిస్తారు. ఒక వ్యక్తి మృతదేహాన్ని ముక్కలుగా చేసి వాటిని రాబందులకు ఆహారంగా వేస్తారు. దక్షిణ కొరియాలో చనిపోయిన వారి అవశేషాలను కంప్రెస్ చేసి టెక్నాలజీ ద్వారా రంగురంగుల పూసలుగా తయారు చేస్తారు. ఇవి రత్నాల రాళ్లలా కనిపిస్తాయి.పూర్వకాలంలో పాపువా న్యూ గినియాలోని మెలనేషియన్లు, బ్రెజిల్‌లోని వారి తెగ ప్రజలు తమ తెగకు చెందిన చనిపోయిన బంధువుల అవశేషాలను తినేవారు. ఘానాలో ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులతో కలిసి సమాధి చేయడానికి ఇష్టపడతారు. అందుకే అక్కడ చనిపోయిన వారిని వివిధ రకాల శవపేటికల్లో ఖననం చేస్తారు. న్యూ ఓర్లీన్స్‌లో ప్రజల సంగీత ప్రేమ ప్రత్యేకమైనది. ఇక్కడ ప్రజలు తమ బంధువులకు వీడ్కోలు పలికేటప్పుడు పెద్ద పెద్ద హార్న్‌లతో కూడిన బ్యాండ్‌ను వాయిస్తారు.
వాయవ్య ఫిలిప్పీన్స్‌లో చనిపోయిన వారి బంధువులు వారి కళ్లను దానం చేస్తారు లేదా వారి కళ్లకు గంతలు కట్టేస్తారు. బ్రిటిష్ కొలంబియా, పశ్చిమ యునైటెడ్ స్టేట్స్‌లోని హైడా తెగ ప్రజలు మృతదేహాన్ని గుజ్జుగా చేసి ఆ గుజ్జును సూట్‌కేస్‌లో లేదా పెట్టెలో పెట్టి చనిపోయిన వ్యక్తి ఇంటి బయట పాతిపెడతారు.

## ప్రపంచంలోనే తొలి ఎలక్ట్రిక్ రోడ్డు నడుస్తూనే ఛార్జింగ్




**హైదరాబాద్:**ప్రస్తుతం టెక్నాలజీ యుగం నడుస్తోంది. టెక్నాలజీ వచ్చిన తర్వాత ప్రపంచంలో చాలా పనులు ఈజీ అయిపోయాయి. ఇకపోతే ఏఐ వచ్చిన తర్వాత ఎన్నో రంగాల్లో మార్పులు వచ్చాయి. ఏఐ జీవితాన్ని సులభతరం చేయగా, ఇతర టెక్నాలజీలు కూడా ఇప్పుడు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. అలాగే మార్కెట్‌లోకి ఎలక్ట్రిక్ కార్లు వచ్చినప్పటి నుంచి కారు నడపడం మరింత ఈజీ అయిపోయింది. ఎలక్ట్రిక్ కార్లలో డీజిల్ లేదా పెట్రోల్ గురించి చింతించాల్సిన పనిలేదు. ఒక్కసారి ఛార్జ్ చేస్తే చాలు లాంగ్ డ్రైవ్‌కు వెళ్లిపోవచ్చు.

## నాగర్ కర్నూల్ గడ్డపై బహుజనుల జాతర

**మహనీయుల జన జాతరకు బయలుదేరిన హుజూర్నగర్ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ నాయకులు ..**



**మన ప్రజాప్రతినిధి //హుజూర్ నగర్:**హుజూర్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు అమరారపు పవెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకు అణగారిన వర్గాలకు విద్యను హక్కులను కల్పించి ఈ దేశంలో ఉన్న 90 శాతం ప్రజలకు సమాన అవకాశాలను కల్పించినటువంటి మహనీయులు వారి యొక్క జయంతులను బహుజన్ సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ గడ్డపై బహుజనుల జాతరను నిర్వహించడం జరుగుతుంది మహనీయుల సిద్ధాంతం పై ఏర్పడిన పార్టీ బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు ఏకమై తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యాధికారం కై ప్రతి ఒక్కరు బహుజన యువత బహుజన ఎంప్లాయిస్ బహుజన కళాకారులు అందరు ఏకమై తెలంగాణ రాష్ట్రంలో నీలి జెండాను ఎగరవేయాలి ఈ కార్యక్రమానికి హుజూర్నగర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు రూపావత్ కొండయ్యగారు.నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఆదిమల్ల బాబురావు నియోజకవర్గం ట్రెజరీ పెదపంగా సురేష్ బాబు మరియు నియోజకవర్గ కార్యదర్శి మాతంగి సతీష్ తదితరులు వెళ్లడం జరిగింది.

## ఎన్ డి ఎస్ ఏ రిపోర్టుతో కాళేశ్వరం లో కెసిఆర్ కట్టుకథలు బట్టబయలు:చీళ్ళ



**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 26:**ఎన్డీఎస్ ఎ రిపోర్టుతో కేసీఆర్ కాళేశ్వరం కట్టుకథలు బట్టలు అయినాయని సౌత్ ఇండియా రాహుల్‌గాంధీ యూత్ ఫోర్స్ నాయకుడు చీళ్ల నాగేశ్వర రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి అంశము అనుమానా స్పదమేనని స్కామ్ చేయడం కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని రైతుల కోసం కానే కాదని ఆయన నొక్కి వక్కాణించారు. ఈ రకంగా అప్పులు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని జాతీయ మీడియాలో ప్రపంచంలో ఎనిమిదో వింత కాళేశ్వరం ప్రాజెక్టు అని గోబెల్స్ ప్రచారం గావించారని, నాటి గవర్నర్ ఎస్ ఎల్ నరసింహన్ కాళేశ్వరం మామూలు ప్రాజెక్టు కాదని దీని తర్వాత కేసీఆర్ ను అందరూ కాళేశ్వరరావు అని పిలుస్తారని పిచ్చి ప్రచారం చేశారని అదంతా పచ్చి అబద్ధమని ఇప్పుడు రుజువైందని నిజం దాగదు, ఆగదు అని ఆయన అన్నారు....

## తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో 38 మంది మావోయిస్టులు హతం

**ఛత్తీస్‌గఢ్ :**మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు కనిపిస్తున్నాయి. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 38 మంది మావోయిస్టులు హతమయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. భారత్‌ను మావోయిస్టు రహిత దేశంగా మారుస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించిన సంగతి తెలిసిందే. అలా ప్రకటించిన కొద్ది రోజులకే భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకోవడం సంచలనం రేపుతోంది. తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో మావోయిస్టుల ఏరివేతకు భద్రతా దళాలు చేపట్టిన విస్తృత ఆపరేషన్‌లో ఏకంగా 38 మంది మావోయిస్టులు హతమయ్యారు. లేటెస్ట్ టెక్నాలజీ ఉపయోగించి ఐదు రోజులపాటు సాగిన ఈ ప్రత్యేక ఆపరేషన్ మావోయిస్టులకు ఊహించని, కోలుకోలేని దెబ్బగా నిలిచింది.
గతంలో మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉన్నప్పటికీ,



ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో వారి కార్యకలాపాలు దాదాపుగా క్షీణించాయి. అయితే, ఒకప్పుడు తెలంగాణ నుంచి మావోయిస్టు ఉద్యమానికి ఆకర్షితులైన అనేకమంది ఛత్తీస్‌గఢ్‌లోని దట్టమైన అటవీ ప్రాంతాలకు తరలివెళ్లారు. అక్కడ భద్రంగా ఉండవచ్చనే ఉద్దేశంతో వారు ఆ ప్రాంతాన్ని తమ స్థావరంగా మార్చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ ఛత్తీస్‌గఢ్‌పై ప్రత్యేక దృష్టి సారించింది. మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించాలనే దృఢ సంకల్పంతో ఉన్న కేంద్ర ప్రభుత్వం.. ఈ దిశగా చర్యలు ముమ్మరం చేసింది.దీనిలో భాగంగానే గత ఐదు రోజులుగా కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతా దళాలు విస్తృతంగా కూంబింగ్ నిర్వహించాయి. గగనతలంలో హెలికాప్టర్లు, డ్రోన్ల సహాయంతో మావోయిస్టుల కదలికలను నిరంతరం పర్యవేక్షించారు. మరోవైపు, మావోయిస్టులు కూంబింగ్ చర్యలను నిలిపివేయాలని, శాంతి చర్చలకు రావాలని డిమాండ్ చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పట్టించుకోలేదు. మావోయిస్టుల ఆనవాళ్లను గుర్తించిన భద్రతా దళాలు వారిపై కాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో 38 మంది మావోయిస్టులు మరణించినట్లు కేంద్ర హోంశాఖ వర్గాలు ధృవీకరిస్తున్నాయి. ఈ భారీ ఎన్‌కౌంటర్ మావోయిస్టుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది.

## ఏపీ లిక్కర్ స్కామ్ ఎవరీ సజ్జల శ్రీధర్ రెడ్డి



**అమరావతి :**ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర సంచలనం సృష్టిస్తున్న మద్యం కుంభకోణం కేసులో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. ఈ కేసులో ఇప్పటికే ఏపీ ప్రభుత్వ మాజీ సలహాదారు కసిరెడ్డి రాజశేఖరరెడ్డి అలియాస్ రాజ్ కసిరెడ్డిని ప్రధాన నిందితుడిగా భావించి పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏపీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో సజ్జల శ్రీధర్ రెడ్డిని అరెస్ట్ చేసింది.శుక్రవారం రాత్రి హైదరాబాద్‌కు వచ్చిన ఏపీ సిట్ అధికారులు, మద్యం కుంభకోణంలో ప్రమేయం ఉందని అనుమానిస్తున్న సజ్జల శ్రీధర్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆయనను హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలించారు. శనివారం సాయంత్రానికి ఆయనను కోర్టులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయని సమాచారం. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన రాజ్ కసిరెడ్డికి తోడల్లుడు అయిన చాణక్య ఇచ్చిన సమాచారం ఆధారంగానే శ్రీధర్ రెడ్డిని అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది.-ఎవరీ సజ్జల శ్రీధర్ రెడ్డిరామకృష్ణారెడ్డితో సంబంధం ఏమిటిసజ్జల శ్రీధర్ రెడ్డి అనగానే చాలామందికి ఏపీ ప్రభుత్వ మాజీ సలహాదారు, వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి కుమారుడు అని సందేహం రావొచ్చు. అయితే, ఈయన రామకృష్ణారెడ్డి కుమారుడు కాదు. కడప జిల్లా పులివెందుల పరిధిలోని తొండూరు మండలం తుమ్మలపల్లికి చెందిన శ్రీధర్ రెడ్డికి, రామకృష్ణారెడ్డికి బంధుత్వం ఉన్నప్పటికీ, అది దగ్గరి చుట్టరికం కాదు.-ఎస్పీవై రెడ్డి అల్లుడు.. వ్యాపారం, రాజకీయ నేపథ్యం:సజ్జల శ్రీధర్ రెడ్డి నంద్యాల నుంచి ఓ దఫా ఎంపీగా పనిచేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త, నంది పైపుల అధినేత ఎస్పీవై రెడ్డి కుమార్తెను వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం ఆయన పులివెందుల నుంచి తన మకాంను నంద్యాలకు మార్చారు. నంద్యాల కేంద్రంగా మామగారి వ్యాపారాలను చూసుకుంటున్నారు. అంతేకాకుండా తన సతీమణి సుజలతో కలిసి ఎస్పీవై రెడ్డి రాజకీయ వారసత్వాన్ని కూడా అందుకున్నారు.శ్రీధర్ రెడ్డి 2012లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో జనసేనలో చేరి నంద్యాల ఎమ్మెల్యేగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక ఆయన జనసేనను వీడి వైసీపీలో చేరారు. పులివెందుల నేటివిటీ, సజ్జల ఇంటిపేరుతో ఆయన తక్కువ కాలంలోనే జగన్‌కు దగ్గరయ్యారని సమాచారం.-లిక్కర్ స్కామ్‌లో కీలక పాత్రధారిగా ఆరోపణలు: జగన్ ప్రభుత్వ హయాంలో 'జే బ్రాండ్స్'గా ముద్రపడిన మద్యం బ్రాండ్లు ఎక్కువగా నంద్యాల పరిధిలోని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ కేంద్రంగానే తయారయ్యాయని ఆరోపణలున్నాయి. లిక్కర్ ముఠా ఇతర కంపెనీల నుంచి సేకరించిన మద్యాన్ని ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్‌లోనే తమ ప్రమాణాల మేరకు నాణ్యతను మార్చి ప్యాక్ చేశాడని ఆరోపణలున్నాయి.. ఈ విధంగా మద్యం కుంభకోణంలో ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ కీలక కేంద్రంగా మారిపోయిందని సిట్ విచారణలో తేల్చిందని సమాచారం.మద్యం పాలసీ రూపకల్పన, ఆయా బ్రాండ్ల ఎంపిక, కంపెనీల నుంచి ముడుపుల ఖరారు, వాటిని స్వీకరించడం, గమ్యస్థానాలకు తరలించడం వంటి అనేక కార్యకలాపాల్లో సజ్జల శ్రీధర్ రెడ్డి కీలక పాత్ర పోషించారని సిట్ భావిస్తోంది. ఈ దందాలో రాజ్ కసిరెడ్డికి ఏ మేర పాత్ర ఉందో, శ్రీధర్ రెడ్డికి కూడా అంతే కీలక పాత్ర ఉందని సిట్ తమ దర్యాప్తులో అనుమానిస్తోంది. తాజా అరెస్ట్ ఏపీ రాజకీయాల్లో, ముఖ్యంగా మద్యం కుంభకోణం కేసు దర్యాప్తులో మరో కీలక మలుపుగా పరిగణిస్తున్నారు.


## 'సివిల్స్' ఎంత టఫ్ టాప్ 10 ర్యాంకర్ల మార్కులే నిదర్శనం




**హైదరాబాద్:** మూడు రోజుల క్రితం దేశంలోనే అత్యంత కఠినమైన సివిల్స్ ఎగ్జామ్స్ కు సంబంధించిన ఫలితాలు వెల్లడి కావటం తెలిసిందే. దేశంలోనే అత్యుత్తమ సర్వీసుకు సంబంధించిన ఈ పరీక్షను క్రాక్ చేయటం అంత మామూలు విషయం కాదు. ఏళ్లకు ఏళ్లు తపస్సు మాదిరి చేస్తుంటారు. అలాంటి పరీక్షను క్రాక్ చేయటమే కాదు.. అత్యుత్తమ ర్యాంక్ ను సాధించిన వారికి సంబంధించిన ఒక విషయం తెలిస్తే మీరు ఆశ్చర్యపోవటం ఖాయం.తాజాగా ప్రకటించిన సివిల్స్ 2024లో టాప్ 10 ర్యాంకర్లకు వచ్చిన మార్కులు బయటకు వెల్లడయ్యాయి. ఈ వివరాల్ని చూసినప్పుడు ఆశ్చర్యపోవాల్సిందే. సాధారణంగా టాప్ ర్యాంకర్లు అంటే.. వందకు 90 ప్లస్ మార్కులు ఖాయంగా వస్తుంటాయి. అందరికి తెలిసిన పది.. ఇంటర్.. ఐఐటీ.. నీట్ లాంటి పరీక్షల్లో 90 ప్లస్ శాతం ఖాయంగా ఉంటుంది. ఆ మాటకు వస్తే కొందరు వందకు వంద రావటం కనిపిస్తుంది.అయితే.. దేశంలోనే అత్యంత క్లిష్టమైన.. కష్టమైన సివిల్స్ ఎగ్జామ్ లో ఈ ఏడాది టాపర్ గా నిలిచారు శక్తి దూబే. ఆమెకు వచ్చిన మార్కులు ఎన్నో తెలుసా? ఆ విషయాన్ని తెలుసుకునే ముందు.. ఈ ఎగ్జామ్ కు ఎన్ని మార్కులకు ఉంటుంది? ఎగ్జామ్ ప్రాసెస్ గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.మొత్తం మూడు దశల్లో ఈ పరీక్ష నడుస్తుంది. ప్రిలిమ్స్.. అందులో పాస్ అయితే మెయిన్స్.. దాన్ని అధిగమిస్తే ఇంటర్వ్యూ. ఆ తర్వాతే ర్యాంకు. ఇంత ప్రాసెస్ ఉండటం.. మార్కులు అంత ఆషామాషీగా రాకపోవటం లాంటివి మామూలే. ఈ మూడు అంచెల్లో సాగే ఈ పరీక్షకు మొత్తం మార్కులు 2025.. ఇందులో మెయిన్ రాతపరీక్షకు 1750 మార్కులు ఉంటాయి. ఇంటర్వ్యూకు 275 మార్కులు ఉంటాయి. 2024 సివిల్స్ లో మొదటి ర్యాంకును సొంతం చేసుకున్న శక్తి దూబేకు వచ్చిన మారకులు అక్షరాల 1043 మాత్రమే. అంటే.. మొత్తం మార్కుల్లో 59.6 శాతం మార్కులే వచ్చాయి.ఇక్కడ చెప్పేదేమంటే.. సివిల్స్ లో స్కోర్ చేయటం అంత తేలికైన విషయం కాదన్నది. శక్తిదూబేకు వచ్చిన 1043 మార్కుల్లో కూడా.. రాతపరీక్షలో 851 మార్కులు (1750 మార్కులకు 50 శాతం కంటే తక్కువ) ఇంటర్వ్యూలో 200 మార్కులు (275 మార్కులకు అంటే 72.7 శాతం) వచ్చాయి. టాపర్ కు వచ్చిన మార్కులే ఇలా ఉంటే.. మిగిలిన వారికి వచ్చే మార్కులు ఎలా ఉంటాయో అర్థమవుతుందిరెండో ర్యాంకర్ హర్షిత గోయల్ 1038 మార్కులు రాగా.. మూడో ర్యాంకును సొంతం చేసుకున్న డోంగ్రే అర్చిత్ పరాగ్ కు సైతం రెండో ర్యాంకర్ కు వచ్చినట్లే 1038 మార్కులు వచ్చాయి, మరి.. ఇద్దరికి ఒకే మార్కులు వచ్చినప్పుడు దేని ఆధారంగా ఒకరికి సెకండ్ ర్యాంకు.. రెండో వారికి మూడో ర్యాంక్ అన్నది చూస్తే.. రాతపరీక్షలో ఎవరికి ఎక్కువ మార్కులు వస్తే వారికి మెరుగైన ర్యాంక్ ను కేటాయిస్తారు.నాలుగో ర్యాంకర్ షా మార్గి చిరాగ్ కు 1035 మార్కులు.. ఐదో ర్యాంకర్ ఆకాశ్ గార్గ్ కు 1032.. ఆరో ర్యాంకర్ కోమల్ పునియాకు 1032.. ఏడో ర్యాంకర్ ఆయుషీ బన్సల్ 1031.. ఎనిమిదో ర్యాంకర్ రాజ్ క్రిష్ణ ఝూ 1031 మార్కులు.. తొమ్మిదో ర్యాంకర్ ఆదిత్య విక్రమ్ అగర్వాల్ కు1027.. పదో ర్యాంకర్ మయాంక్ త్రిపాటికి 1027 మార్కులు వచ్చాయి. టాపర్ నుంచి టాప్ 10 ర్యాంకులు సాధించిన వారిని చూస్తే.. వారి మధ్య మార్కుల వ్యత్యాసం చాలా చాలా తక్కువగా కనిపిస్తుంది. ఒక్క టాపర్ కు సెకండ్ ర్యాంకర్ కు మధ్య మాత్రమే 5 మార్కులు తేడా ఉంది. మిగిలిన వారికి చూస్తే.. సమానంగా ఉండటం కనిపిస్తుంది.

## సరిహద్దుల్లో ఉత్కంఠ.. పోస్తున్న పాకిస్తాన్

**జమ్మూ కాశ్మీర్:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన దారుణమైన ఉగ్రదాడి దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. అయితే ఈ దాడికి ముందే పాకిస్థాన్‌కు దీని గురించి తెలుసా? ఒకవేళ భారత్ దీనికి ప్రతిస్పందనగా తమ మీద చర్యలు తీసుకుంటే ఎలా ఎదుర్కోవాలనే వ్యూహంతో పాకిస్థాన్ ఉందా? సరిహద్దుల్లోని తాజా పరిస్థితులను గమనిస్తున్న అమెరికా నిఘా వర్గాలు అవుననే సమాధానం ఇస్తున్నాయి. పాకిస్థాన్ ముందే యుద్ధానికి సన్నద్ధమవుతోందని, సరిహద్దుల్లో భారీగా సైన్యాన్ని మోహరించిందని స్పష్టం చేస్తున్నాయి. అమెరికాలోని పెంటగాన్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, భారత్ తమపై దాడి చేయవచ్చని పాక్ ముందుగానే ఊహించింది. ఒకవేళ అలా జరిగితే వెంటనే స్పందించడానికి, ప్రతిఘటించడానికి పక్కా ప్రణాళికలు రెడీ చేసుకుంది. నియంత్రణ రేఖ వెంబడి ఎత్తైన ప్రాంతాల్లో పాకిస్థాన్ సైన్యం గతంలో ఎన్నడూ లేనంత భారీగా మోహరించి ఉండటమే దీనికి నిదర్శనం. సాధారణంగా అక్కడ ఒకటి లేదా ఇద్దరు సైనికులు మాత్రమే ఉంటారని, ఇప్పుడు పెద్ద సంఖ్యలో దళాలు



ఉండడం వారి వ్యూహంలో భాగమేనని అమెరికా నిఘా వర్గాలు భావిస్తున్నాయి.గతంలో భారత్ జరిపిన సర్జికల్ స్ట్రైక్స్‌ను దృష్టిలో ఉంచుకుని అలాంటి చర్యలకు అవకాశం ఉందని పాకిస్తాన్ ముందే అంచనా వేసింది. అందుకే సరిహద్దుల్లో లెటెస్ట్ నిఘా వ్యవస్థలను ఏర్పాటు చేయడంతో పాటు శక్తివంతమైన దళాలను మోహరించింది. భారత్ ఒకవేళ సర్జికల్ స్ట్రైక్స్కు పాల్పడినా దీటుగా తిప్పికొట్టేందుకు పాకిస్థాన్ సిద్ధంగా ఉందని పెంటగాన్ అధికారులు చెబుతున్నారు. అంతేకాదు, భారీ శతఘ్నులు, స్నైపర్ గన్స్‌తో భారత సైన్యం తమ స్థావరాలపై కాల్పులు జరిపే అవకాశం ఉందని గ్రహించిన పాకిస్థాన్, రాత్రికి రాత్రే కొన్ని ముఖ్యమైన స్థావరాలను ఖాళీ చేసిందని కూడా వారు తెలిపారు.మొత్తం మీద చూస్తే పాకిస్థాన్ చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. పహల్గాం ఉగ్రదాడి నుంచి భారత్ తేరుకుని తమపై చర్యలు తీసుకునేలోపే పాకిస్థాన్ ఈ స్థాయిలో సన్నద్ధం కావడం చూస్తుంటే,
ఇది కేవలం యాదృచ్ఛికంగా జరుగుతున్న పరిణామం కాదని భారతీయ రక్షణ నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో భారత్ ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళుందనేది ఇప్పుడు కీలకంగా మారింది.
మరోవైపు, భారత సైన్యానికి చెందిన మాజీ అధికారులు పాకిస్థాన్‌పై 24 గంటల్లోనే చర్యలు తీసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.
ఏం జరుగుతుందో వేచి చూడాలి.

## మాజీలు జాతీయ జెండా వాడితే కర్ణాటక హైకోర్టు కీలక ఆదేశాలు




**కర్ణాటక:**పదవి పోయిన తర్వాత కూడా ఆ రాజసాన్ని కంటిన్యూ చేయాలని భావించే నేతలు కొందరు ఉంటారు. అలాంటి వారికి నిబంధనలు అస్సలు పట్టవు. అలాంటి వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలంటూ స్పష్టం చేసింది కర్ణాటక హైకోర్టు. మాజీ ఎంపీలు.. ఎమ్మెల్యేలు.. జాతీయ జెండా.. చిహ్నం వాడే అంశంపై కర్ణాటక హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ తరహా ఉదంతాలకు సంబంధించి కేంద్ర.. రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక సూచన చేసింది. ఈ తరహా అంశాలపై కఠిన మార్గదర్శకాల్ని రూపొందించాలని పేర్కొంది. దీనికి సంబంధించిన ఉత్తర్వుల్ని జారీ చేసింది.మాజీ ఎంపీలు.. ఎమ్మెల్యేలు జాతీయ జెండాను.. చిహ్నాన్ని అనధికారికంగా ఉపయోగించే తీరును ఆపాలని కోరుతూ కర్ణాటక హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ ఒక ప్రజాహిత వ్యాజ్యాన్ని దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టారు కర్ణాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్ వీ అంజరియా.. జస్టిస్ ఎం.ఐ. అరుణ్ సభ్యులతో కూడిన ద్వి సభ్య ధర్మాసనం.పదవిలో లేని నేతలు తమ లెటర్ హెడ్ మీద కానీ.. వాహనాల మీద కానీ జాతీయ చిహ్నాలను ప్రదర్శించటం దురదృష్టకరమని.. తప్పుదారి పట్టించే చర్యగా స్పష్టం చేసింది. ఈ తరహా చర్యలు ప్రజలకు తప్పుడు సందేశాన్ని పంపుతాయని పేర్కొంది.